దుర్గామాతకు విశేష పూజలు


గాయత్రి దేవాలయంలో రేణుకా ఎల్లమ్మతల్లి సహిత గ్రామదేవతల దర్శనం


న్యాల్‌కల్‌రోడ్డులోని లలితాదేవి ఆశ్రమాలయంలో అమ్మవారు

రెండో రోజు గాయత్రి దేవిగా దర్శనం

నిజామాబాద్ సిటీ/జక్రాన్‌పల్లి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారి ఆలయాలు, మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండోరోజు అమ్మవారు బ్రహ్మచారి రూపంలో దర్శనమిచ్చారు. నగరంలోని కిసాన్‌గంజ్ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో గాజులతో అలంకరించారు. న్యాల్‌కల్‌రోడ్డుని లలితాదేవి ఆశ్రమాలయంలో అమ్మవారిని తమలపాకులతో అలంకరించారు. ఆలయ ధర్మాధికారి రాజేందర్‌శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొమ్మ సుధాకర్‌గుప్తా, వెంకటేశంగుప్తా పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలం బ్రాహ్మణ్‌పల్లిలో అమ్మవారికి బీజేపీ నాయకుడు దినేశ్ కులాచారి పూజలు నిర్వహించారు.


నగరంలోని ఓల్డ్ హౌసింగ్‌బోర్డులో..


బ్రాహ్మణ్‌పల్లిలో పూజలు చేస్తున్న దినేష్‌కులాచారి


కిషన్‌గంజ్‌లో కొలువుదీరిన దుర్గామాత

బతుకమ్మ సంబురం


ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థలో..


కన్యకాపరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నిశిత కళాశాల ఆవరణలో..

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఎస్ఎస్ఆర్, నిశిత కళాశాలల్లో బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగులపూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మలను అందంగా పేర్చిన విద్యార్థినులకు ఎస్ఎస్ఆర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. ఎస్ఎస్ఆర్ కళాశాల చైర్‌పర్సన్ హరితాగౌడ్, డైరెక్టర్ మారయ్యగౌడ్, బోధనేతర సిబ్బంది లక్ష్మణ్‌గౌడ్, ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, నిశితకళాశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు. కన్యాకాపరామేశ్వరి ఆలయంలో మహిళలు బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


నీరజ్

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్‌కు చెందిన తలారి నీరజ్ అండర్ -19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు సర్పంచ్ చేతనరెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో ఈ నెల 17 నుంచి 19వ తేదీవరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. నీరజ్‌ను ఉపసర్పంచ్ నాయిక రాజు, ఎంపీటీసీ జయ, సత్యనారాయణ,విజయ్‌రెడ్డి తదితరులు అభినందించారు.

పీఆర్ సీఈని కలిసిన జెడ్పీటీసీ



సిరికొండ: జిల్లాకు కొత్తగా వచ్చిన పంచాయతీరాజ్ సీఈ కనకరత్నంను సిరికొండ జెడ్పీటీసీ మాన్‌సింగ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై చర్చించినట్లు జెడ్పీటీసీ తెలిపారు.

క్లుప్తంగా

నేడు మండల పరిషత్ సమావేశం

మోపాల్: మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మోపాల్ రైతువేదికలో ఎంపీపీ లతాకన్నీరాం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లింగం నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో పూర్తి నివేదికలతో రావాలని సూచించారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు.

కవి చెన్న శంకర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: నగరానికి చెందిన కవి చెన్న శంకర్‌ను ధార్మిక సాహిత్య వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని దొడ్డి కొమురయ్య హాల్‌లో 'విశ్వకారుణ్య మూర్తి, మహ్మద్ ప్రవక్త' అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో పాల్గొన్న శంకర్ చక్కని కవిత్వం రాసి వినిపించినందుకు మెమెంటో, శాలువ, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ రషీద్, డాక్టర్ నాళేశ్వర శంకరం, డాక్టర్ టి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో వ్యక్తిత్వ వికాస తరగతులు



నిజామాబాద్ సిటీ: దేవి నవరాత్రులను పురస్కరించుకొని నగరంలోని వినాయక్‌నగర్ పంచముఖి హనుమాన్ ఆలయంలో సోమవారం వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యుడు సేర్ల దయానంద్ మాట్లాడుతూ.. మానవుని పుట్టుక, మరణం మన చేతుల్లో లేదని, పుట్టుక, మరణం మధ్యఉన్న జీవితం ఎలా నడవాలో, ఎలా జీవించాలో తెలుపేది వ్యక్తిత్వ వికాసమని అన్నారు. కార్యక్రమంలో కడివేరు లింబాద్రి, దీకొండ దేవేందర్ గుప్తా, అర్జున్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలి



నిజామాబాద్ రూరల్ : యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలని సారంగాపూర్ గ్రామ బరంగ్ దళ్ సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సభ్యులు హరిచరణ్, వెంకటేశ్, సాయిబాబా, సురేశ్, అశోక్, శ్రీనివాస్, ఆంజనేయులు, నాగరాజు, సాయిరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానం



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగుకు చెందిన సైకాలజిస్ట్ రమేశ్‌కు అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానం చేశారు. విశ్వతేజస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో విద్యావేత్తలు దేవ శంకర్, హన్మాండ్లు అవార్డును రమేశ్‌కు అందజేశారు. సంస్థ నిర్వాహకులు తిరునగరి శ్రీహరి, హన్మాండ్లు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

సిరికొండ: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకొని నూతన దుస్తులను సర్పంచ్ యెన్నం రాజారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ బడాల రామకృష్ణ, వార్డు సభ్యులు మంజుల, వీడీసీ చైర్మన్ సంతోష్, కారోబార్ ప్రవీణ్, రామస్వామి గౌడ్ పాల్గొన్నారు.

అనాథశవానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: అనాథ శవానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మూడోటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై ప్రవీణ్ అనుమతితో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, గౌరవ అధ్యక్షుడు మద్ది గంగాధర్, ఈసీ మెంబర్లు కాసుల సాయితేజ, కార్యవర్గ సభ్యులు మయూర్, జయదేవ్ సదరం హోం ఇన్‌చార్జి శ్రీదేవి, సమత పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని వినతి


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర శివారులోని ఐదో డివిజన్‌లో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపించారు. వారి నుంచి రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్‌చేశారు. ఆ భూమిలో బోర్గాం(పి), ఆర్యనగర్, మహాలక్ష్మీనగర్, వినాయక్‌నగర్, మాధవనగర్, పాంగ్రాలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వెంకన్న, నగర కార్యదర్శి సుధాకర్, డివిజన్ సహాయ కార్యదర్శి సాయాగౌడ్, నాయకులు గంగమల్లు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా కార్తీక్

జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన జక్కం కార్తీక్‌ను బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు ఆయనకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ కులాచారి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపేలక్ష్యంగా పని చేస్తానని కార్తీక్ అన్నారు.

ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లుల చెల్లింపుపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: విద్యుత్ బిల్లులను ఎప్పుడు, ఎక్కడైనా వెబ్‌సైట్, మొబైల్‌యాప్ ద్వారా చెల్లించడంపై ఈనెల 18 నుంచి సెక్షన్ల పరిధిలోని రెవెన్యూ కలెక్షన్స్ సెంటర్లలో వినియోగదారులకు అవగాహన కల్పించనున్నట్లు టౌన్ ఏడీఈ తోట రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఫ్లెక్సీలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో పట్టణ ఏఈ ఆర్ సునీత, డి శ్రీనివాస్, రామ్‌సింగ్, గంగా శేఖర్, సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

దిల్‌రాజు కుటుంబానికి పరామర్శ


దిల్‌రాజు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బాజిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజుతోపాటు ఆయన కుటుంబ సభ్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో పరామర్శించారు. దిల్ రాజు తండ్రి శ్యాం సుందర్‌రెడ్డి ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. శ్యాంసుందర్‌రెడ్డి చిత్రపటానికి బాజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిమ్స్‌లో

హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్న జిల్లా ఎస్సీ సంఘం అధ్యక్షుడు బంగారు సాయిలు కుమారుడు సుధీర్‌ను రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. డయాలసిస్ యూనిట్‌కు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత విభాగం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని బాజిరెడ్డి కోరారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


పథకాలపై అవగాహన కల్పిస్తున్న సుస్మితా బెనర్జీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (డీసీడీపీ) కార్యక్రమంలో భాగంగా పోస్టల్‌శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుస్మితా బెనర్జీ అన్నారు. మండలకేంద్రంలో డీసీడీపీ కార్యక్రమంపై సోమవారం ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీమా, సుకన్యసమృద్ధి యోజన తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. పోస్టల్ శాఖ ద్వారా అనేక పథకాలు అమలుచేస్తున్నామని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని సుస్మితా బెనర్జీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ రవికుమార్, ధర్మారం సబ్ పోస్ట్‌మాస్టర్ ప్రదీప్‌కుమార్, ఎంఓ గోపాల్, స్నేహిత్, మోపాల్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ అరవింద్, శ్రీలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ధ్యానకేంద్రం 18వ వార్షికోత్సవం



నిజామాబాద్ సిటీ: పరమహంస సద్గురు పూలాజీ బాబాసిద్ధేశ్వర సంస్థాన్ ధ్యాన కేంద్రం 18వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు కేంద్రం సభ్యులు తెలిపారు. ధ్యాన కేంద్రం స్థాపించి 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యక్రమానికి హాజరుకానున్న సిద్ధేశ్వర సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్, గౌరవ అధ్యక్షుడు ఇంగ్లే వామన్‌లతో ఆధ్యాత్మిక సత్సంగము ఉంటుందని తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం బాధ్యుల నియామకం


నియామక పత్రం అందుకుంటున్న బాలకిషన్

నిజామాబాద్‌నాగారం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సుజీత్‌సింగ్ ఠాకూర్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామడగు బాలకిషన్ నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ వారికి సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల హక్కులు, డిమాండ్ల సాధనకు కృషి చేయాలని సూచించారు. బీసీల ఉద్యమ పోరాటంలో సంఘం జాతీయ, రాష్ట్ర కమిటీలు అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. చట్టసభల్లో, మహిళ రిజర్వేషన్లలో, ప్రభుత్వ పథకాల్లో, రాజకీయ ప్రాతినిథ్యంలో, రాజకీయ పార్టీల పదవుల్లో, ఉద్యోగాల కల్పనలో, పదోన్నతుల్లో సముచిత స్థానం దక్కే వరకు అలుపెరగని పోరాటం చేయాలన్నారు. త్వరలోనే నిజామాబాద్ జిల్లాలో బీసీ గర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. సుజిత్, బాలకిషన్ నియామకం పట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ విశ్వాసం కోల్పోయింది

సుభాష్‌నగర్: గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలుచేయడంలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని, ప్రజల్లో ఆ పార్టీ విశ్వాసం కోల్పోయిందని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి, కార్పొరేటర్ న్యాలం రాజు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ముఖ్యంగా పదేళ్లలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని, తాజా మేనిఫెస్టోలో స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇస్తామని మరోసారి మోసం చేయాలని చూస్తోందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం మహిళలకు దీపావళి కానుకగా గ్యాస్ ధర తగ్గిస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. రూ.400లకు సిలిండర్ ఇస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పదేళ్లలో ఒక్క కొత్త రేషన్‌కార్డు ఇవ్వలేని సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవాచేశారు. నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన బీఆర్ఎస్‌కు అన్నివర్గాల ప్రజలు, మహిళలు తరిమికొట్టేందుకు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం


పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జగన్

ఇందల్వాయి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ సోమవారం ప్రారంభించారు. ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తల సమావేశాలకు కార్యాలయం అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్‌నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, వైస్ ఎంపీపీ అంజయ్య, నాయకులు కుమార్, రఘు, పులి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌కు చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్ తల్లి మచ్చర్ల సావిత్రి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బాజిరెడ్డి జగన్ పరామర్శించారు. ఆయన వెంట పడకల్ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు గంగారెడ్డి, ఉప సర్పంచ్ రిత్విక్, పార్టీ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దేవాగౌడ్, పార్టీ నాయకులు ఉన్నారు..

ఆర్థిక సాయం

మోపాల్: మండలంలోని బాడ్సి గ్రామానికి చెందిన నడ్పి సాయిలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మృతుడి భార్య నర్సవ్వకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు, గ్రామస్తులు పిల్లి సాయిలు, జగన్, రాజారెడ్డి, సుమన్, సంజీవ్ రెడ్డి, తిరుపతి తదితరులున్నారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

సిరికొండ: ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని భారత జాగృతి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ సాయిచరణ్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో జాగృతి గ్రామ కన్వీనర్లను నియమించారు. మండల కో కన్వీనర్‌గా గంగదాస్, సిరికొండ గ్రామ కన్వీనర్‌గా ప్రేమ్, హుస్సేన్‌నగర్‌కు వినీల్, గడ్కోల్‌కు దీపక్, తూంపల్లికి రత్నాకర్, పాకాలకు దేవయ్య, ముషీర్‌నగర్‌కు సాయిలు, రావుట్లకు జలం, పోత్నూర్‌కు నితీశ్, పందిమడుగుకు దత్తు, చీమన్‌పల్లికి సుధీర్, కొండూర్‌కు నరేశ్‌ను నియమించారు. మండల కన్వీనర్ జయానంద్, విక్కీ, పోత్నూర్ ఉపసర్పంచ్ మహేశ్ పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన జాగృతి నాయకులు

ఉత్తమ క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ నిర్వహిస్తున్న జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులను ఆర్‌సీఓ అలివేలు, ప్రిన్సిపాల్ సంగీత సోమవారం అభినందించారు. బాసర జోన్ నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాలకు సంబంధించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు అక్టోబర్ 13 నుంచి 16వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించారు. 14 గురుకుల పాఠశాలల విద్యార్థినులు పాల్గొనగా, ఆరు ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. అండర్-14 విభాగంలో గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, అండర్-17 విభాగంలో గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, అథ్లెటిక్స్, అండర్-19 విభాగంలో గేమ్స్ ఓవరాల్ చాంపియన్ పోటీల్లో విజయం సాధించారు. విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దిన వ్యాయామ అధ్యాపక, ఉపాధ్యాయులు నీరజ, జ్యోత్స్న అభినందించారు. జోనల్ స్థాయి పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,400	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,610	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మ్యాడ్-2023-(తెలుగు)- 1.30, 7.30 : తంతిరాం చాప్టర్-2-10.25
స్క్రీన్-2	చిన్న(తెలుగు)-10.40 సగిలేటికథ(తెలుగు)-10.30 మధురపూడి గ్రామం(తెలుగు)-4.30 స్కంద(తెలుగు)-7.20 రాక్షసకావ్యం(తెలుగు)-10.30
స్క్రీన్-3	చిన్నా(తెలుగు)-1.30,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రాక్షసకావ్యం(తెలుగు)-1.05 మ్యాడ్(తెలుగు)-4.00 జవాన్(హిందీ)- 6.50 స్కంద(తెలుగు)-10.15
స్క్రీన్-2	పా పెట్రోల్(ఇంగ్లీష్)-1.20 స్కంద(తెలుగు)- 3.35 గాడ్(తెలుగు)-7.05 మ్యాడ్(తెలుగు)-10.00
స్క్రీన్-3	నీతునే నేను (తెలుగు)-12.00 మధురపూడి గ్రామం(తెలుగు)-2.45 పా పెట్రోల్(ఇంగ్లీష్)-5.05,7.20 సగిలేటి కథ(తెలుగు)-9.35
స్క్రీన్-4	తంతిరాం(తెలుగు)-2.20 చిన్నా(తెలుగు)-4.40 ది క్వార్సిస్ట్(ఇంగ్లీష్)-7.40 మిషన్ రాణిగంజ్(హిందీ)-10.15
దేవి	మ్యాడ్(తెలుగు)-11.15,2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్	నీతోనే నేను (తెలుగు)
లలితామహల్	యూనివర్సిటీ(తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)